# ఎవరి కన్నీరు?

★



ప్రతి మనిషికి మమతనేది అందరిపైనా కాకపోయినా ఏదో ఒకరిపై జీవితాంతంలో అంకితం చేసుకుంటారు. ఆ మమత ఉండే స్థానం మనసు! ఈ మనసు సర్వాంతర్యామి యేపనికైనా మనసే పునాదిగానిలుస్తుంది. ఆ పునాదినే మన వాడుక భాషలో ఆశగా రూపొందింది. ఈ ఆశకు హద్దనేది లేకపోతే పద్ధతిలేని లెక్కల్లా ఉంటాయి జీవితాలు.

ఒక తండ్రి తన కొడుకు తనకంటే ప్రయోజకుడు కావాలనే ఆశతో ఉంటాడు. ప్రస్తుతానికి స్కూల్స్ ఇనస్పెక్టర్ కనకా రావు కొడుకు రవిని బోరన్ గజిటెడ్ గా ఏ ఇంజనీరో, ఏ డాక్టరో చదివించి, ఫారన్ పంపించాలని గట్టి ఆశ గూడుకట్టుకుంది.

స్కూల్స్ శెలవులు ముగిశాయి.

ఇనస్పెక్టర్ కనకారావు స్కూల్స్ విజిట్ చేసేందుకు బయల్దేరాడు. వచ్చిన ఇనస్పెక్టర్‌ను స్కూల్ హెడ్ మాష్టర్ చూసి, 'వస్తున్నాడ్రా యముడు! రెండు వాయ ఇడ్లీలు తినేస్తాడు సరికదా ఇనస్పెక్షన్ కరక్టుగా వ్రాయడానికి మనిషికి ఐదు చొప్పున ఇచ్చినా ఏం ముప్పు తెస్తాడో ఏమో?' అని మనసులోనే తిట్టుకుంటూ నమ్రతతో చేతులు జోడించి ఎదురు వచ్చాడు.

హెడ్ మాష్టర్‌నుద్దేశిస్తూ, 'ఫస్ట్‌క్లాస్ సర్టిఫికేట్‌లు పూర్తిగా తయారైనాయా? అడిగాడు ఇనస్పెక్టర్' తయారైపోయాయి సార్! తమరి సంతకాలుకోసం!...'తీసుకురా'

మాష్టర్ అవి తీసుకొచ్చి ముందుంచాడు. ఇనస్పెక్టర్ వాటిపై సంతకాలుచేస్తూ— 'ఒక్కొక్క కాండిడేట్‌కి ఏం తీసుకుంటారో గుర్తుందా?'

'ఇంతకుముందున్న రేటే కదా సార్!'

'దానికి రెట్టింపు, తెలిసిందా?' 'వీళ్ళిచ్చుకోలేరు సార్!'

'అదేమిటోయ్ నీ సొమ్మునట్లు బాధపడతావ్? అవతల మా అబ్బాయికి డాక్టర్ సీటు కోసం డొనేషన్ కట్టాలి. నేనూ చాలా ఇబ్బందిపడిపోతున్నాను! తెలిసిందా?'

'తమరు అంత ఆగ్రహం చూపిస్తే ఎలాగ సార్! అలాగే చేస్తాను సార్! టిఫన్ తయారైందని కబురొచ్చింది. దయచేయండి సార్!'

★ ★ ★

మూడు రోజులనుండి ముసురు. కూలివాళ్ళకు రెక్కాడక ఆకలితో డొక్కలు కాలిపోతున్నాయి. గంగన్న పంచరాటకు జారబడి కూర్చొని, కాల్చే చుట్ట నుసి మలుపుతూ, ముంజూరునుండి దారల్లా వర్షంపడుతుంటే శత్రువుగా భావించి కసితీరక చుట్టకొసకొరికాడు. ఇంతలో తన కొడుకు శ్రీను వచ్చి,

రచన: శ్రీ గుత్తుర్తి సోమేశ్వరరావు

'నాన్నా! నాన్నా! నాతో చదివే కుర్రాళ్ళంతా హైస్కూల్లో జాయినవుతున్నారు. ఇంకో రెండ్రోజులుపోతే సీట్లు కాళీలుండవట నాన్నా! పది హేను రూపాయలుంటే ఇవ్వవా?' అని మారాం చేసాడు.

'చప్, నోర్ముయ్యాయ్! ముసురుగురించి కూలాడక ఇంటాదిరి చస్తుంటే, ఈడికేమో డబ్బిస్తే హైస్కూల్లో జేరుతాడట! స్కూలు లేదు గీలు లేదు పో, పో' అని గూట్లో దాచిన రేషన్ కార్డు పట్టుకున్నాడు. అదెందుకండి అంది భార్య. మూడు రోజులనుండి పిల్లలు సైతం పస్తున్నారు. కార్డులోనున్న సామాన్లు ఇడిపించుకోడానికి గూడా డబ్బులేని ఈ కార్డెంతో, ఈ సమయంలో నేనూ అంతేనే! అలా బజార్లోకి పోయి, ఎవరైనా ఇడిపించుకొనేవాళ్ళకు లాభంగా అమ్మేసి డబ్బులు తీసుకువస్తాను! అని గంగన్న బయల్దేరాడు.

శ్రీను మనసు డబ్బుకోసం తహతహలాడింది. చదువుకొని ప్రయోజకుడునైతే ఈకరువు మన కుండదనుకుంటున్నాడు. ఇనస్పెక్టర్ కనకారావు మాత్రం తన కొడుకు ప్రయోజకుడై ఫారిన్ పంపిద్దామని ఉంది. ఇరువురి ఆశ పురోభివృద్ధికి సంబంధించిందే కాని. ఉన్నవాడు ముందుకు పోవడానికి అనేక మార్గాలున్నాయి. లేనివాడికి లోతైన గోతులే మిగిలాయి.

గంగన్న తడుస్తూనే ఇంటికొచ్చి, 'ఏమే! ఈ పూటైనా కాస్త గంజికాసి పొయ్యే' అంటూ తడిసిన పది రూపాయల నోటు భార్యకందించాడు. 'నోటు తడిసి ముద్దయింది గూట్లో ఆరబెట్టండి గడిసేపుండేక బియ్యం తెస్తాను' అంది.

శ్రీను పంచతో తచ్చాడుతూ విని, నెమ్మదిగా పోయి గూట్లో పది రూపాయల నోటు చేత చిక్కించుకొని, తన స్కూల్ కి పరుగు తీసాడు. మాస్టర్ చేతిలో పది రూపాయల నోటు పెట్టి, నా సర్టిఫికేట్ త్వరగా ఇచ్చేయండి.





మేము అతినూతనమైన యంత్రసాధనములను అమర్చి అతి సరసమగు, ఆకర్షణీయముగా, నేత్రానందకరమైన, జంకాళాలు మరియు బెడ్ షీట్లను తయారుచేస్తున్నాము. మహాశయులు మాకు చేయూతనిచ్చి అత్యధికముగా ఆర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ ఆర్డరును వెంటనే గమనించి సప్లై చేయుదుము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

**Sivakumar Industries**

**BHAVANI - 638301**

**P. B. No. 38 Tel.: "JAMAKALAM"**

**Phone No. 265**

మధ్యాహ్నమే హైస్కూల్లో చేరిపోతాను.'' అని ప్రాధేయపడ్డాడు, ''అదేం కుదరదు శ్రీనూ! మిగిలిన ఐదు రూపాయలు త్వరగా తెస్తే పని జరుగుతుంది!'' అన్నారు. శ్రీను తన లేమిని వ్యక్తపరుస్తూ కంట తడిపెట్టాడు, అయినా ఇవ్వననేసాడు మాష్టరు.

ఇంటి దగ్గర గంగన్న, భార్య పది రూపాయల నోటు పోయిందని లభోదిభోమంటూ ఈపని ఆ శ్రీనుగాడే చేసాడని ఊహించారు, గంగన్న ఉద్రేకుడై కోపం బుసలుకొడుతూ కర్ర చేత పట్టుకొని వర్షంలో బయల్దేరాడు.

మైన్ రోడ్డులో శ్రీను ఏడుపు మొహంతో ఎదురయ్యాడు. గంగన్న కొడుకుని చూసి నిప్పుల్లా కళ్ళెర్రచేసి ముందు కురికాడు, శ్రీను భయంతో కంపించి వెనుతిరిగి పరుగుతీసాడు. ఎదురుగా సైకిల్‌పై స్పీడుతో గొడుగు వేసుకొని ఒకరొస్తున్నారు. సైకిల్ 'ఢీ' కొనేతంగా శ్రీను వచ్చాడు. సైకిల్‌కి సడన్ బ్రేకు పడటం, విధివశాత్తు చక్రం క్రింద పేడ ఉడడంవలన ప్రక్కకు జారడం ప్రక్కనుండే కారు దూసుకుంటూ వచ్చి, సైకిల్ వ్యక్తిని 'ఢీ' కొనేసరికి తూలిపోయాడు. శ్రీను మాత్రం పరుగు ఆపలేదు. చుట్టుప్రక్కలవాళ్ళంతా స్థంబించిపోయి చూసారు: యాక్సిడెంటులో గురైనవ్యక్తి ఇనస్పెక్టర్ కనకారావు కొడుకు రవి అన్నారంతా! పాపం! ఇది ఎవరి కన్నీరు?



# - పెద్దల మాట -

శ్రీ ఆర్, వామనమూర్తి

భారతదేశం 'భోగభూమి' కాదు కర్మభూమి. హానీ, కీడు, హింస మానివేసి ఆత్మార్పణ అలవరచుకున్ననాడు ఈ భారతావని స్వర్గతుల్యమవుతుంది.

—గాంధీజీ.

శ్రావ్యమైన కంఠంతో నిరంతర సాధనతో శిష్టులు మెచ్చే సంగీత కళారాధకులు గావచ్చు పవిత్రమైన జీవితంనుంచి సామరస్యమనే గాన సౌరభం జనింపచేయగలవారు బహుకొద్ది.

—మహాత్మాగాంధి.

సజ్జనుల బాధలు దుఃఖాలుకూడా సుఖ సంతోషాలకు బాట వేస్తాయి. కాని, దుర్జనుల సిరిసంపదలూ పేరు ప్రఖ్యాతులూ వారిని బాధపెడుతూ చుట్టూ వారిని బాధల్లో ముంచుతాయి.

—ఎవర్సన్.

ప్రేమ అనేది పూలకుండీలో పెరిగే పుష్పం వంటిదికాదు, ఆరుబయట అల్లుకుపోయే అడవి తీగెవంటిది. అడవి తీగె అవకాశవశాన మన యింటి వాకిట్లోగాని పువ్వు తొడగితే ఆ పుష్ప సోయగం గురించి కవితలల్లుతాం - లేకపోతే పిచ్చి పువ్వులని కొట్టి పారేస్తాం.

—జాన్ గాల్స్‌వర్తీ.

అగ్ని మన బానిస. కాని, ఒక్కోసారి యజమాని అవుతుంది,

—కార్లయిల్.